# ఎస్సీలను విభజించేందుకు కుట్రలు

**జనాభా ప్రకారం రిజర్వేషన్లకు వ్యతిరేకం.. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తేతెలంగాణ): 'రాష్ట్రంలో ఎస్సీలను విభజించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం' అని చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. కులవివక్ష లేదని ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం ఆక్షేపణీయమని తెలిపారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా ధర్మాసనం తీర్పునివ్వడం శోచనీయమని చెప్పారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలోని 30 లక్షల మంది మాలల ఐక్యత, ఆత్మగౌరవాన్ని చాటేందుకే డిసెంబర్ 1న సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సభను ఎవరికీ వ్యతిరేకంగా నిర్వహించడంలేదని, కొందరు మాత్రం ఎందుకు భయపడుతున్నారో అర్థంకావడంలేదని చెప్పారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ఈ సభ ద్వారా తీసుకెళ్తామని పేర్కొన్నారు. దళితులకందిన ఫలాలన్నీ మాలలే అనుభవిస్తున్నారని కొందరు అభాండాలు వేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు చైర్మన్ చిన్నయ్య, నాయకులు సర్వయ్య, మల్లయ్య, మందా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌కు బదులుగా భట్టి!

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన ఎన్నికలే ప్రధాన ఎజెండాగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గైర్హాజరు కావడం ఆసక్తికరంగా మారింది. ఢిల్లీలో శుక్రవారం జరిగిన సమావేశాలకు తొలుత ఏఐసీసీ నుంచి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందింది. దీంతో ఆయన రాష్ట్రంలో అధికారిక కార్యక్రమాలేవీ పెట్టుకోకుండా ఢిల్లీ వెళ్లటానికి సిద్ధమయ్యారు. కానీ అనూహ్యంగా ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పిలుపు రావటం గాంధీభవన్ వర్గాల్లో హల్‌చల్ సృష్టించింది.

**ఏం జరుగబోతున్నది?**

మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని కాంగ్రెస్ పరిపాలన విధానం కూడా ఓ కారణం అని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలిసింది. ప్రధానంగా హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలులో ఇటు తెలంగాణ అటు కర్ణాటక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. అవే తరహా గ్యారెంటీలను కాంగ్రెస్ కూటమి మహారాష్ట్రలోనూ ప్రకటించింది. ఈ గ్యారెంటీల ప్రకటనతోనే కూటమికి దెబ్బపడ్డదని, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అధిష్ఠానం ఒక అంచనాకు వచ్చినట్టు సమాచారం. అధికారంలో ఉన్న కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, కానీ దాన్ని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమయ్యామని కాంగ్రెస్ భావిస్తున్నది. ఇది సవాల్ సమయం అని, ఎన్నికల ఫలితాలను విశ్లేషించి తక్షణమే గుణపాఠాలు నేర్చుకొని భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేయాలని ఏఐసీసీ పెద్దలు నిర్ణయించారు. ఇలాంటి కీలకమైన సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రిని వద్దని చెప్పటం పట్ల ఏం జరుగబోతున్నదనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఊపందుకున్నది.

**సిద్ధరామయ్యను కూడా పిలవలేదు**

విదర్భ ప్రాంతంలోని నాగ్‌పూర్, గడ్చిరోలి, చంద్రాపూర్, గోండియా, మరఠ్వాడా ప్రాంతంలోని నాందేడ్, పర్భని, వార్ధా తదితర జిల్లాలు తెలంగాణకు సరిహద్దుగా ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇవే జిల్లాలలో ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రచారం చేసిన ఒక్క నియోజకవర్గంలో తప్ప కాంగ్రెస్ పార్టీ మరెక్కడా గెలవలేదు. ఓటమికి గల కారణాల మదింపు జరుగుతున్న సమయంలో ఆయన సలహాలు ఏమీ అవసరం లేదన్నట్టుగా రేవంత్‌ను పక్కన పెట్టడం వెనుక కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఏమిటనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రేవంత్‌రెడ్డినే కాకుండా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కూడా సమావేశాలకు ఆహ్వానించలేదు. ఆయనకు బదులుగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హాజరైనట్టు తెలిసింది.

**నంబరింగ్‌కు భయపడే..**

ఏడాది కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సగటున వారానికోసారి ఢిల్లీ వెళ్తున్నారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' పత్రిక ఆయన ఢిల్లీ యాత్రలకు ఒకటోసారి.. రెండోసారి.. 29వ సారి అంటూ నంబరింగ్ ఇస్తున్నది. దీన్నే ప్రతిపక్షాలు అందుకొని ఇన్నిసార్లు ఢిల్లీ చుట్టు చక్కర్లు కొడుతున్న మీరు రాష్ట్రానికి ఎన్ని నిధులు పట్టుకొచ్చారంటూ నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాల విమర్శల నుంచి తప్పించుకోవటం కోసమే సీఎం ఢిల్లీ టూర్ రద్దు చేసుకున్నారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. పైగా ఏఐసీసీ సమావేశం ఎజెండాలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలేమీ లేవని, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన భట్టిని, అక్కడి ప్రభుత్వ ఏర్పాటులో సలహాలు సూచనలు ఇవ్వాలని ఆహ్వానించారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.


रजिस्ट्री सं. डी.एल. 33004/99 REGD. NO. D. L.-33004/99

भारत का राजपत्र

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-25112024-258886

సిజి-డిఎల్-ఇ -25112024-258886

असाधारण

విశేష పత్రం

भाग II-खण्ड 3-उप-खण्ड (ii)

పార్ట్ II - సెక్షన్ 3 - సబ్ సెక్షన్ (ii)

प्राधिकार से प्रकाशित

అధికారిక ప్రకటన

सं. 4623] नई दिल्ली, शुक्रवार, नवम्बर 22, 2024/ अग्रहायण 1, 1946

No.4623] న్యూ ఢిల్లీ, శుక్రవారం, నవంబర్ 22, 2024/అగ్రహాయన 1, 1946

**రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ**

**ప్రకటన**

న్యూ ఢిల్లీ, 22 నవంబర్, 2024

**S.O. 5012 (E)**– జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును)లోని సెక్షన్ 3A లోని సబ్ సెక్షన్ (1) క్రింద జారీ చేసిన భారత రాజ పత్రం, విశేష పత్రం, పార్ట్–II, సెక్షన్–3, సబ్ సెక్షన్ (ii)లో ప్రచురించబడిన రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం **S.O. 2395 (E) తేది: 20-06-2024** యొక్క ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలోని కి.మీ. 124.300 నుండి కి.మీ. 160.113 (మంచిర్యాల సెక్షన్) వరకు భూమి విస్తరణలో NH 63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ఫోర్-లేనింగ్ మొదలగునవి), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కోసం సదరు ప్రకటనకు అనుబంధ షెడ్యూల్‌లో నిర్దేశిత భూమి సేకరణకు వారి ఉద్దేశం ప్రకటించినది.

సదరు నోటిఫికేషన్ ప్రధానాంశం సదరు చట్టంలోని సెక్షన్ 3A లోని సబ్–సెక్షన్ (3) క్రింద తేది: **14 జూలై, 2024**న **"మన తెలంగాణ"** తెలుగు దినపత్రిక మరియు **"ది హిందు"** ఇంగ్లీష్ దినపత్రికలలో ప్రచురించబడినది.

అభ్యంతరాల నిమిత్తపు కాలవ్యవధిలో సెక్షన్ 3–సి క్రింద సమర్థ ప్రాధికారికి ఎలాంటి అభ్యంతరాలు అందలేవు.

సదరు చట్టంలోని సెక్షన్ 3D లో సబ్–సెక్షన్ (1)ను అనుసరించి సమర్థ ప్రాధికారి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి దాఖలు చేశారు.

అందువలన, ఇప్పుడు సమర్థ ప్రాధికారి యొక్క సదరు నివేదిక అందిన తరువాత సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్ సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ పైన తెలిపిన ఉద్దేశ్యం కొరకు సదరు షెడ్యూల్‌లో తెలిపిన భూమిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటిస్తుంది.

సదరు ప్రకటన సదరు చట్టంలోని సెక్షన్ 3D క్రింద అవసరమైన విధంగా భారత రాజపత్రం, విశేషపత్రం, పార్ట్ II, **నెం.4623 న్యూ ఢిల్లీ, శుక్రవారం, నవంబర్ 22, 2024**లో ప్రచురించబడింది.

తదుపరిగా, సదరు చట్టంలోని సెక్షన్ 3D లోని సబ్–సెక్షన్ (2)ను అనుసరించి అధికారిక రాజ పత్రంలో ఈ నోటిఫికేషన్ ప్రచురణపై సదరు షెడ్యూల్లో పేర్కొనబడిన సదరు భూమి తాకట్టు రుణ భారాలు ఏవీ లేకుండా ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలముగా ప్రకటన ఇస్తోంది.

అందువలన, ఇప్పుడు సెక్షన్ 3Gలోని సబ్–సెక్షన్ (3)ను పాటిస్తూ సమర్థ ప్రాధికారి అనగా భూ సేకరణ కొరకు **రెవెన్యూ డివిజినల్ అధికారి మరియు సమర్థ ప్రాధికారి, భూసేకరణ మంచిర్యాల జిల్లా, మంచిర్యాల** వారి కార్యాలయములో ఈ **బహిరంగ ప్రకటన** ప్రచురణ తేదీ నుండి **14.12.2024న సా. 5.00 గం.** నాటికి **15 రోజుల** కాల వ్యవధిలోగా దిగువ ఇందులో ఇవ్వబడిన షెడ్యూల్‌లో తెలిపిన భూమికి సంబంధించి ఈ ప్రొసీడింగ్స్ క్రింద సేకరించబడే భూమి యజమానులు లేదా భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరిని వారి క్లైమ్‌లను దాఖలు చేయుటకు సమర్థ ప్రాధికారి ఇందుమూలముగా ఆహ్వానిస్తున్నారు.

సదరు భూమిలో ప్రయోజనం గల వ్యక్తులందరూ సదరు భూములలో వారి సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ దిగువ పట్టికలో తెలిపిన తేదీన భూ సేకరణ కొరకు **రెవెన్యూ డివిజినల్ అధికారి మరియు సమర్థ ప్రాధికారి (CALA) NHAI, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల (NH 63)** సమక్షంలో వారి భూములకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు మరియు జిరాక్స్ కాపీలతో స్వయంగా లేదా ఏజెంట్ లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా హాజరు కావలసిందిగా సూచించబడుచున్నారు.

తెలంగాణ — జిల్లా : మంచిర్యాల

| క్ర. సం. | మండలం పేరు | గ్రామం పేరు | విచారణ తేది & సమయం | విచారణ ప్రదేశం |
|---|---|---|---|---|
| 1 | మందమర్రి | క్యాతన్‌పల్లి | 16.12.2024 & 17.12.2024 @ 11:00 A.M to 03:00 PM | తహసీల్‌దార్ వారి కార్యాలయం, మందమర్రి. |
| 2 | | తిమ్మాపూర్ | | |
| 3 | మంచిర్యాల | మంచిర్యాల | 18.12.2024 @ 11:00 A.M to 03:00 PM | తహసీల్‌దార్ వారి కార్యాలయం, మంచిర్యాల. |
| 4 | లక్షెటిపేట్ | మోదెల | 19.12.2024 @ 11:00 A.M to 03:00 PM | తహసీల్‌దార్ వారి కార్యాలయం, లక్షెటిపేట్ |
| 5 | | లక్షెటిపేట్ | | |
| 6 | | ఇటిక్యాల | | |
| 7 | | పోతేపల్లి | | |
| 8 | | మిట్టపల్లి | | |
| 9 | | గుల్లకోట | 20.12.2024 @ 11:00 A.M to 03:00 PM | |
| 10 | హాజీపూర్ | పడ్తన్‌పెల్లి | 21.12.2024 @ 11:00 A.M to 03:00 PM | తహసీల్‌దార్ వారి కార్యాలయం, హాజీపూర్. |
| 11 | | హాజీపూర్ | | |
| 12 | | కర్ణమామిడి | | |
| 13 | | నర్సింగాపూర్ | 23.12.2024 @ 11:00 A.M to 03:00 PM | |
| 14 | | గుడిపేట్ | 24.12.2024 @ 11:00 A.M to 03:00 PM | |
| 15 | | ముల్కల్ల | 27.12.2024 & 28.12.2024 @ 11:00 A.M to 03:00 PM | |
| 16 | | పోచంపాడ్ | | |
| 17 | | వేంపల్లి | | |

దిగువ ఇవ్వబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూములలో ప్రయోజనం గల వ్యక్తులందరూ (భూముల యజమానులు మరియు ప్రయోజనం గల ఇతర వ్యక్తులు) సదరు భూమిలో (వారి వాటా, భూమి ఏరియా, దానికి అనుసంధానం చేసిన ఇతర ఆస్తులు ఉదా: కట్టడాలు/చెట్లు మొదలైనవి) మరియు సంబంధిత రికార్డులతో సహా సదరు భూములలో సంబంధిత ప్రయోజన స్వభావాన్ని తెలియజేస్తూ **వారి క్లైమ్‌లను దాఖలు చేయాల్సిందిగా** ఇందుమూలముగా సూచించబడుచున్నారు. **సదరు భూమి యజమానులు లేదా ప్రయోజనం గల వ్యక్తులు వారి పరిహారం మొత్తం జమ చేసేందుకు** వారి బ్యాంక్ ఖాతాల వివరాలను తెలియజేయవలెను. సదరు క్లైమ్ లను దిగువ సూచనాత్మక ఫార్మేట్‌లో దాఖలు చేయవలెను.

| గ్రామం/ పట్టణం పేరు | భూ యజమానులు /ప్రయోజనం గల వ్యక్తి పేరు | ఫీల్డ్ సర్వే నం. | అతని వాటాలో భూమి విస్తీర్ణం | భూమిపై ఉన్న ఏవైనా కట్టడాలు/ చెట్లు/గొట్టపు బావి | పాన్ నం. | అతను/ఆమె నిర్వహిస్తున్న ఖాతా ఉన్న బ్యాంక్ మరియు శాఖ పేరు | బ్యాంక్ ఖాతా నెం., బ్యాంక్ శాఖ యొక్క IFSC కోడ్ వివరాలు |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**షెడ్యూల్**

తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలో కి.మీ. 124.300 నుండి కి.మీ. 160.113 (ఆర్మూర్– జగిత్యాల–మంచిర్యాల సెక్షన్) భూమి విస్తరణలో NH 63 పరిధిలోకి వచ్చే కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించే భూమి సంక్షిప్త వివరణ.

ఇంగ్లీష్ మరియు హిందీలో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి | తెలుగులో నోటిఫికేషన్ కొరకు స్కాన్ చేయండి

[F. No. NHAI/PIU/MNCL/AJM/2024/3a-01/3D]

జిల్లా: మంచిర్యాల

ప్రచురణ తేది: 22-11-2024

అభయ్ జైన్, డైరెక్టర్.

https://egazette.gov.in/

https://morth.gov.in/

https://bhoomirashi.gov.in/auth/revamp/showFileDf.cshtml?notification_id=56505&file_id=28538

సం/-

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్

మరియు సమర్థ ప్రాధికారి భూ సేకరణ కొరకు (CALA) NHAI, మంచిర్యాల (NH 63)


## రాష్ట్రంలో కొత్త పునరుజ్జీవ ఇంధన పాలసీ

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ఈ ఏడాదికాలంలో ట్రాన్స్‌కో, జెన్‌కోతోపాటు డిస్కంలలో దుబారాను తగ్గించి విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు అధిక ప్రాధాన్యమిచ్చినట్టు ప్రభుత్వం ప్రకటించింది. భవిష్యత్తు విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీని(కొత్త పునరుజ్జీవ ఇంధన విధానం) రూపొందిస్తున్నట్టు తెలిపింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా విద్యుత్తురంగ విజయాలపై ప్రభుత్వం శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. తొలి ఏడాదిలో రాష్ట్రంలోని 29 లక్షల రైతుల సంక్షేమం కోసం రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్తు సబ్సిడీ భారాన్ని భరించినట్టు తెలిపింది. 200 యూనిట్లలోపు 50 లక్షల కుటుంబాలకు జీరోబిల్లులు అందించినట్టు వెల్లడించింది. 39,067 విద్యాసంస్థలకు రూ.101కోట్ల సబ్సిడీని విడుదల చేసినట్లు ప్రకటించింది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లోని 1, 2 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానించినట్టు తెలిపింది. కొత్తగా 244 కొత్త సబ్‌స్టేషన్లు నెలకొల్పుతున్నట్టు, ఐదు గ్రామాలను పూర్తిగా సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మాడల్ ప్రాజెక్టును చేపట్టినట్టు వివరించింది.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పేదలకు ప్రాధాన్యం

- **అధికారులకు సీఎం ఆదేశం**

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన నివాసంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి దశలో దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేనివారు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌లో లోపాలు లేకుండా చూడాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐడీడీఏల పరిధిలో ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు గదులను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అవకాశం కల్పించాలని సూచించారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్, ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గప్‌చుప్‌గా 'తెలంగాణ తల్లి' విగ్రహ పరిశీలన!

- పెద్ద అంబర్‌పేటలో రూపు దిద్దుకుంటున్న విగ్రహం
- ఎవరికీ సమాచారం ఇవ్వకుండా వెళ్లిన సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ తల్లి విగ్రహ పనులను పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయంలో ఆవిష్కరించబోయే విగ్రహాన్ని హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేటలో ప్రభుత్వం తయారు చేయిస్తున్నది. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని ఓ వెంచర్‌లో ఏర్పాటు చేసిన షెడ్డులో శిల్పం తయారీ పనులు జరుగుతున్నాయి. స్థానిక నేతలు, మున్సిపల్ అధికారులు, ఇతరులకు సమాచారం ఇవ్వకుండా శుక్రవారం ముఖ్యమంత్రి ఒక్కరే నేరుగా అక్కడికి వెళ్లి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రెండుమూడు రోజుల్లో పనులు పూర్తవుతాయని, అనంతరం సీఎం మరోమారు విగ్రహాన్ని పరిశీలిస్తారని తెలిసింది. డిసెంబర్ మొదటి వారంలో విగ్రహాన్ని సచివాలయానికి తరలించి ఆవిష్కరణకు సిద్ధం చేస్తారు. శిల్పం చెక్కుతున్న ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సుల్తాన్‌పూర్, కొడంగల్‌లో సైన్స్‌సెంటర్లు

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): జేఎన్టీయూ సుల్తాన్‌పూర్ క్యాంపస్, కొడంగల్‌లో కొత్తగా సైన్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీచేసింది. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో క్యాటగిరీ–3, టైప్ 3 సైన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో–151ని జారీచేసింది. రూ.6.65కోట్ల వ్యయంతో ఒక్కో సైన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ సెంటర్లు ఫిజికల్ సైన్స్, గణితం, ఎలక్ట్రానిక్స్, లైఫ్‌సైన్సెస్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఉపయోగపడతాయని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

## ఐటీ ఉద్యోగార్థులకు వీఎల్ఎస్ఐ శిక్షణ

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఐటీ ఉద్యోగాలు ఆశిస్తున్నవారి కోసం వీఎల్ఐఎస్ శిక్షణనిచ్చేందుకు ప్రత్యేక లైవ్ ప్రోగ్రామ్స్‌ను ప్రసారం చేయనున్నట్టు టీ–సాట్ సీఈవో బీ వేణుగోపాల్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30 నుంచి 2025 ఏప్రిల్ 26 వరకు ఐదు నెలలపాటు ప్రత్యక్ష ప్రసారాలను అందుబాటులోకి తెస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, పాటానిక్స్ వ్యాలీ కార్పొరేషన్, అడ్వాన్స్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీల భాగస్వామ్యంతో శిక్షణ తరగతులుంటాయని చెప్పారు. మూడు లక్షల మందికి శిక్షణనివ్వనున్నామని, ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ కోర్సుల విద్యార్థులు ఈ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రసారాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు 5% ఐఆర్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగుల మధ్యంతర భృతి (ఐఆర్)ను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా బేసిక్ పేపై ఐదుశాతం ఐఆర్‌ను పెంచింది. దీంతో ప్రభుత్వరంగ సంస్థలు, సహకారసొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, యూనివర్సిటీల్లోని బోధనేతర సిబ్బందికి ప్రయోజనం కలుగుతుంది. ఆయా సంస్థల్లో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్లకు సైతం వర్తిస్తుందని తెలిపింది. మధ్యంతర భృతి పెంచడంపై ప్రభుత్వ రంగ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు.

## మున్సిపాలిటీల్లో విజయోత్సవాలు

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పాటై ఏడాదైన సందర్భంగా మున్సిపాలిటీల్లో విజయోత్సవాలు నిర్వహించనున్నారు. 142 మున్సిపల్ కమిషనర్లతో ఆ శాఖ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టణాలలో వార్డుల వారీగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు.

## ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు మధ్యంతర భృతి

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు కూడా మధ్యంతర భృతి 5 శాతం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, సభ్యులు కుమార్, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకయ్య, అనిల్‌కుమార్, అత్తార్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 9న ప్రజాభవన్ ముట్టడి

- **జీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ వెల్లడి**

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): గొల్లకుర్మలకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ సర్కారు వైఖరిని నిరసిస్తూ డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడికి గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం సంఘం కార్యాలయంలో జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ హాజరై మాట్లాడారు. పశుసంవర్ధక శాఖకు మంత్రి లేకపోవడంతో ఎవరిని కలువాలో కూడా అర్థంకావడంలేదన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండర్ నోటీస్ నెం. 19-Mech-VB-FUR-TPTY-24-25 తేది: 27-11-2024**

PUB/1188

దిగువ పనుల కొరకు చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి, దక్షిణ మధ్య రైల్వే వారు భారత రాష్ట్రపతి తరపున ప్రముఖ కాంట్రాక్టర్‌ల నుండి IREPS ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

**1. టెండర్ నెం:** టెండర్ నోటీస్ నెం. 19-Mech-VB-FUR-TPTY-24-25, తేది:27-11-2024, పని వివరణ: క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి, దక్షిణ మధ్య రైల్వే వద్ద SS-1 షెడ్యూల్స్ కాలంలో వందే భారత్ కోచ్‌లలో బోగీలు మరియు ఫర్నిషింగ్ ఐటంలను గమనించుట. **అంచనా విలువ:** రూ.30,10,636.64 (ముప్పై లక్షల పది వేల ఆరు వందల ముప్పై ఆరు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే). **బిడ్ సెక్యూరిటీ:** రూ.60,200/- (అరవై వేల రెండు వందల రూపాయలు మాత్రమే), **టెండర్ ఫారం ధర:** రూ.0 (దిగువ తెలిపిన గమనిక 1ను చూడండి), **పూర్తి చేయు కాలం:** పని ప్రారంభ తేదీ నుండి 12 నెలలు.

**గమనిక:** 1. GCC 2022యొక్క పేరా నెం.3 (పార్ట్ 1) ప్రకారం టెండర్‌ఫారాలు టెండర్ దారులందరికి ఉచితంగా జారీ చేయబడును. అందువల్ల టెండర్ డాక్యుమెంట్‌లో టెండర్ డాక్యుమెంట్ ధర పేర్కొనబడలేదు.

**1. వివరణ:** టెండర్ బాక్స్ ముగింపు **తేది:** 19-12-2024, **సమయం:** 11.00 గం.

**చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, CRS, తిరుపతి**

**టెండరు ప్రకటన నం. LGD/L/07/2024-25/OT తేది: 29-11-2024**

PUB/1189

టెండరు నం.LGD/L/07/2024-25/OT-E-Tender ముగింపు తేది:21-12-2024న 11.00 గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న Dy. CEE/LGDS వారు ఇ–టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే తమ ఒరిజినల్ /రివైజ్డ్ బిడ్లను దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

కాంట్రాక్టర్లు బయానా (బిడ్ సెక్యూరిటీ) నిమిత్తం ఈ టెండరుకు సంబంధించి ఇ–పేమెంట్ గేట్‌వే ద్వారా నగదులో గానీ లేదా భారతదేశంలోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయుట లేదా టెండరు డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా చెల్లింపులు చేయుటకు అనుమతించ బడతారు. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం–M ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు గడువు దాటి 60 రోజుల కాల వ్యవధి కొరకు చెల్లుబాటులో ఉండాలి. ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీ బిడ్స్ దాఖలు గడువు 5 పని రోజుల లోగా టెండరు డాక్యుమెంట్‌లో సూచించిన ప్రకారం నామినేట్ చేయబడిన అధికారికి స్వయంగా అందజేయాలి. ఇ–టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో బి.జి. స్కాన్ చేసిన కాపీ దాఖలు చేయనట్లయితే మరియు/లేదా నిర్దిష్ట కాల వ్యవధిలోగా ఒరిజినల్ బి.జి. దాఖలు చేయనట్లయితే బిడ్ వెంటనే తిరస్కరణకు దారి తీస్తుంది.

1 **టెండరు నంబర్:**LGD/L/07/2024-25/OT. **పని వివరణ:** క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ వద్ద ఎసి కోచ్ RMPU డక్ట్ క్లీనింగ్. **ప్రకటిత విలువ:** రూ.38,91,451/– (ముప్పై ఎనిమిది లక్షల తొంబై ఒక్క వేల నాలుగు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే), **బిడ్ సెక్యూరిటీ:**రూ. 77,800/– **పూర్తి చేయు కాలం:** అంగీకార పత్రం జారీ తేదీ నుండి 24 నెలలు, **ముగింపు తేది:** 21-12-2024న 11.00గం.

1. **వెబ్‌సైట్ వివరాలు:** www.ireps.gov.in

**టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డ్ ప్రదేశం:** డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్–500017.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్**

**టెండరు ప్రకటన**

PUB/1192

దిగువ పనుల కోసం సీనియర్ డివిజన్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్, హైదరా బాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 26.12.2024న 11.30 గం.ల వరకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

**1. టెండరు నం.** Y/SG/36/2024-25/14 **తేది:** 29.11.2024, **పనిపేరు:** హైదరాబాద్ డివిజన్ – సిగ్నల్ & టెలికాం ఏర్పాట్లు – (1) రైల్ నిలయం: రైల్ నిలయం, సి–బ్లాక్, 4వ అంతస్తు, TRD ఆఫీస్‌లో రైల్ నిలయం మరియు ఆఫీసు చాంబర్ల 7వ అంతస్తులో PCEE's ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ యొక్క పునర్నిర్మాణం ప్రతిపాదనకు సంబంధించి టెలికాం ఏర్పాట్లు. (2) PFA/O/RNలో కన్‌స్ట్రక్షన్ అకౌంట్స్ కోసం తాత్కాలిక వసతి నిర్మాణానికి సంబంధించి టెలికాం ఏర్పాట్లు (కాన్ఫరెన్స్ హాల్). (3) రైల్ నిలయం 7వ అంతస్తు PCSTE's ఆఫీసు వద్ద PCSTE ఛాంబర్, ఆఫీసర్స్ ఛాంబర్స్ (5 నంబర్లు) మరియు S&T కంట్రోల్ ఆఫీసు యొక్క పునర్నిర్మాణం – టెలికాం ఏర్పాట్లు. (4) రైల్ నిలయం – రైల్ నిలయం A–బ్లాక్, 2వ అంతస్తులో PCOM/SC ఆఫీసు యొక్క మరమ్మతులు/పునర్నిర్మాణం – టెలికాం ఏర్పాట్లు. **సుమారు విలువ:** (రూ.): 16631362/– **బయానా:** (రూ.) 233200/–

2. టెండరు నం. Y/SG/36/2024-25/15 **తేది:** 29.11.2024, **పనిపేరు:** హైదరాబాద్ డివిజన్ – 1) SC-DHNE సెక్షన్: PASR – సమకాలికమైన రిసెప్షన్ & డిస్పాచ్ సౌకర్యంతో అడిషనల్ లూప్‌లైన్, 2) SC-DHNE సెక్షన్: SHNR - BABR స్టేషన్ల మధ్య కి.మీ. 69/0-100 వద్ద LC నం. 33కు బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జ్ (RUB) ప్రతిపాదిత నిర్మాణం, 3) SC-DHNE సెక్షన్: MBNR-MQN స్టేషన్ల మధ్య RUB ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 122/200-300 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నం. 65 తొలగించుట. 4) SC-DHNE సెక్షన్: DUU-VDI స్టేషన్లు మధ్య RUB ఏర్పాటు చేయుట ద్వారా కి.మీ. 258/600-700 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నం. 141 తొలగించుట. 5) SC-DHNE: గద్వాల్ - 700 *15 mts CC ప్లాట్‌ఫాం సర్ఫేస్ వేయుట ద్వారా ప్లాట్ ఫాం సర్ఫేస్ మెరుగుపరుచుట. 6) SC-MUE. BDHN-700 *15 mts CC ప్లాట్ ఫాం. సర్ఫేస్ వేయుట ద్వారా ప్లాట్ ఫాం సర్ఫేస్ మెరుగుపరుచుట. 7) SC-DHNE: DUU-KRNT నుండి DUU వరకు గూడ్స్ షెడ్ తరలించుట. a) స్లీపర్ మ్యాటింగ్ 700 * 20mtsతో గూడ్స్ ప్లాట్ ఫాం. b) కాంక్రీట్ పేవ్‌మెంట్ మరియు లైటింగ్ సౌకర్యంతో విడి ఎంట్రీ & ఎగ్జిట్ కొరకు 8mts వెడల్పుతో రెండు అప్రోచ్ రోడ్లు. c) రిటైనింగ్ వాల్ మరియు డ్రైయిన్ ఏర్పాటు చేయుట. d) లోడింగ్/అన్‌లోడింగ్ PFతో సహ 8 హై మాస్ట్ లైట్స్ మొత్తం. 8) SC-DHNE సెక్షన్: ప్రస్తుతమున్న RUB బ్రిడ్జ్ నం. 476A, LC నం. 146 వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచ్‌లు, హంప్స్ వంటి అనుబంధ పని నిర్మాణం కొరకు ప్రతిపాదన & 9) SC-MUE సెక్షన్: ప్రస్తుతమున్న RUB బ్రిడ్జ్ నం. 514A, LC నం. 161 వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచ్‌లు హంప్స్ వంటి అనుబంధ పని నిర్మాణం కొరకు ప్రతిపాదన–స్నిగల్ & టెలికాం ఏర్పాటు. **సుమారు విలువ:** (రూ.): 22860857.39/– **బయానా:** (రూ.) 264300/–

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, హైదరాబాద్

A1517

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నెం: C/C/Catg./GMUs/A1,A,B,C/1/2024 తేది:29.11.2024**

PUB/1190

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు ఇ–టెండరింగ్ పోర్టల్ అనగా **www.ireps.gov.in** ద్వారా కేటరింగ్ స్టాల్స్ ఏర్పాటు చేయుట మరియు ఆపరేషన్ కొరకు ఇ–టెండర్లు కోరుతున్నారు. తదనుగుణంగా, సికింద్రాబాద్ డివిజన్ A1, A, B, C కేటగిరీ స్టేషన్ల వద్ద 35 కేటరింగ్ స్టాల్స్ ఏర్పాటు చేయుట మరియు ఆపరేషన్ కొరకు టెండర్లు జారీచేసింది మరియు అవి **https://www.ireps.gov.in/** వెబ్‌సైట్‌లో ప్రకటించబడినవి.

| కేటగిరీ | టెండరు నెం. | బిడ్ల దాఖలు కొరకు చివరి తేది | వివరణ |
|---|---|---|---|
| కేటరింగ్ స్టాల్స్ | SCCATG1172024 నుండి SCCATG1512024 | 16-12-2024 15:00 గం. వరకు | సికింద్రాబాద్ డివిజన్‌లో A1,A,B,C కేటగిరీ రైల్వే స్టేషన్ల వద్ద 35 కేటరింగ్ స్టాల్స్ (టీ స్టాల్స్ మరియు ఫ్రూట్ జ్యూస్ స్టాల్స్) ఏర్పాటు చేయుట మరియు ఆపరేషన్ కొరకు ఇ–టెండర్లు కోరబడుతున్నవి. వివరాల కొరకు వెబ్‌సైట్: **www.ireps.gov.in** చూడగలరు. |

ఆసక్తిగల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించవలెను మరియు ఇ–టెండరు ప్రకటన గురించి సవివరమైన సమాచారం కొరకు పైన తెలిపిన ప్రకారం వెబ్‌సైట్ చూడగలరు. విచారణలు/స్పష్టీకరణలు కొరకు దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.

**సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్**

**నెం. C/C/E-Auction/SC/2024-25 తేది: 29.11.2024**

PUB/1191

భారత రాష్ట్రపతి, యూనియన్ ఆఫ్ ఇండియా తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు కమర్షియల్ ఎర్నింగ్ మరియు NFR కాంట్రాక్టుల కొరకు ఇ–వేలం కోరుతున్నారు. తదనుగుణంగా SC డివిజన్ దిగువ కేటగిరీల కొరకు ఇ–వేలం ప్రాసెస్ చేసింది మరియు అవి **https://www.ireps.gov.in**లో ప్రకటించబడినవి.

| క్ర.సం. | కేటగిరీ | ఇ–వేలం తేది |
|---|---|---|
| 1 | పార్సిల్ | 02.12.2024. |
| 2 | పార్కింగ్ | 02.12.2024, 05.12.2024, 11.12.2024. |
| 3 | కేటరింగ్ | 11.12.2024. |
| 4 | PU (పే అండ్ యూజ్ టాయిలెట్స్) | 11.12.2024. |
| 5 | EV (ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్, బ్యాటరీ స్వాపింగ్) | 09.12.2024. |
| 6 | MIX (ఫన్ జోన్, పార్సిల్ స్కానర్స్) | 10.12.2024. |
| 7 | WVM (వాటర్ వెండింగ్ మెషీన్) | 11.12.2024. |
| 8 | MSS-HK (మెయింటెనెన్స్ ఆఫ్ రోబోటిక్ రిలాక్సేషన్ చెయిర్స్, హెల్త్ కియోస్క్) | 13.12.2024. |
| 9 | MPS | 13.12.2024. |

పూర్తి వివరాల కొరకు పార్టీలు **https://www.ireps.gov.in/website** సందర్శించవచ్చు. ఏవేని విచారణలు/స్పష్టీకరణల కొరకు దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించండి.

A1525 **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్.**